## బీఆర్ఎస్‌లో చేరిన 65 కుటుంబాలు


పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 5 : ములుగు జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం నూగూరు మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన 65 కుటుంబాలు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వాజేడు, వెంకటాపురం మండలాల కోకన్వీనర్ గుడవర్తి నర్సింహ మూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబులు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎగ్జిట్‌పోల్ సర్వేలన్ని బీఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమైందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెల్పూరి లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ప్రధాన కార్యదర్శి పిల్లరిశెట్టి మురళి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు పూణెం శ్రీదేవి, స్థానిక సర్పంచ్ చిడెం లాలిబాబు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధూరి, నాయకులు ముడుంబా శ్రీనివాస్, శాంతమూర్తి యాదవ్, బల్లె శంకర్‌రావు, ఉద్యమ నాయకులు నాగేశ్వరరావు, బెగ సాంబశివరావు, చింతల శ్రీను, మోహన్‌రావు, ఏడుకొండలు, పోతురాజు, జానకిరావు, మల్లికార్జున్‌రావు, రవి పాల్గొన్నారు.

## సీఎం సభకు పటిష్ట బందోబస్తు


సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ వినీత్ జి

కొత్తగూడెం క్రైం, నవంబర్ 5: సీఎం కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు ఎస్పీ వినీత్ గంగన్న ఆధ్వర్యంలో సుమారు 1,600 మంది పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హెలికాప్టర్ నుంచి కిందికి దిగి సీఎం కేసీఆర్ కాన్వాయ్‌లో వెళ్తుండగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాన్వాయ్‌ను ఆపి తనిఖీ చేశారు. సీఎంతోపాటు సెక్యూరిటీ బృందం తనిఖీలకు సహకరించారు.


ముఖ్యమంత్రి ప్రత్యేక వాహనాన్ని తనిఖీలు చేస్తున్న రిటర్నింగ్ అధికారులు



# బీఆర్ఎస్ హయాంలోనే పోడు రైతులకు పట్టాలు

### బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 5: బీఆర్ఎస్ హయాంలోనే పోడు రైతుల కష్టాలు తీరాయని, ప్రతిఒక్కరికీ పట్టాలు అందాయని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం పట్టణంలో ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చొరవ తీసుకుని ఎస్టీల రిజర్వేషన్లను 6శాతం నుంచి 10 శాతం పెంచారని కొనియాడారు. తొమ్మిదేళ్ల పాలనలోనే సీఎం గిరిజనులు, ఆత్మ గౌరవంతో బతికేలా చేశారన్నారు. ఏజెన్సీలో ప్రతి ఇంటికీ ఇప్పుడు నల్లా నీరు అందుతున్నదన్నారు. అనంతరం కార్యకర్తలకు తెల్లం దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.


తెల్లం వెంకట్రావుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న శాంతినగర్ కాలనీవాసులు

### బీఆర్ఎస్‌లో చేరికలు..

భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన పలువురు రజక సంఘం నాయకులు ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారికి తెల్లం గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. తెల్లం మాట్లాడుతూ.. పార్టీలో చేరి, పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి మున్ముందు సముచిత స్థానం ఇస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, రైతుబంధు సమితి సభ్యుడు దారపునేని రాంబాబు, నాయకులు బొలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేశ్ గౌడ్, నర్రా రాము, నక్కా ప్రసాద్, మానె రామకృష్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఎండీ నవాబ్, మల్లెల లోకేశ్, మామిడి పుల్లారావు, రజక సంఘం నాయకులు సుందరపల్లి సత్యవతి, వెంకటేశ్వర్లు, అమలాపురం శ్రీను పాల్గొన్నారు.


భగవాన్‌దాస్ కాలనీలో దుకాణదారుడిని బీఆర్ఎస్‌కు ఓటేయ్యమని కోరుతున్న తెల్లం వెంకట్రావు

### 'ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి'

భద్రాచలం, నవంబర్ 5: వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆమె స్థానిక నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి వివరించారు. బీఆర్ఎస్‌తోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమన్నారు.


తెల్లం సమక్షంలో చేరికలు


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ

# బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

పర్ణశాల, నవంబర్ 5 : దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరారం, చిన్నబండ్రేవు, తాటివారిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చిన్నబండ్రేవు గ్రామంలో ఉన్న శివాలయంలో డాక్టర్ తెల్లం వెంకట్రావ్ గెలవాలని గ్రామస్తులు పూజలు చేశారు. గ్రామాల్లో బూత్ కమిటీల సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలు ప్రతిరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యానారాయణమూర్తి, ఎంపీపీ రేసు లక్ష్మి, మండల ప్రతినిధి జానీపాషా, మండల కార్యదర్శి కణితి రాముడు, కామేశ్, కొమ్ము జితేంద్ర, చిన్నబండ్రేవు సర్పంచ్ కారం జయ, గౌరారం సర్పంచ్ సోడి జ్యోతి పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, తాటివారిగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

### తాటివారిగూడెంలో...

పర్ణశాల, నవంబర్ 5 : మండలంలోని తాటివారిగూడెం గ్రామంలో డాక్టర్ తెల్లం వెంకటరావు గెలుపు కోసం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యానారాయణ, ఎంపీపీ రేసు లక్ష్మి, జానీపాషా, కుంజా సోమయ్య ఇంటింట్రిపచారం చేశారు. ప్రతిఒక్కరికీ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### దుమ్ముగూడెం మండలంలో..

దుమ్ముగూడెం, నవంబర్ 5 : భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని నారాయణరావుపేట, తూరుబాక, దుమ్ముగూడెం, ములకలపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు వాల్‌పోస్టులు, మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.


ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు